# రిస్క్ వద్దు.. కారుకు గుద్దు..

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదు..
- పేదల అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ఆశయం
- మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలి
- నెక్కొండ రోడ్డు షోలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నెక్కొండ రోడ్ షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు, ఉత్సాహంగా గంతులేస్తున్న మహిళలు

నర్సంపేట, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీ నాయకులు రాని సీఎం పదవి కోసం కొట్లాడు కుంటున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా సమయంలో రైతుబంధు ఇవ్వడం కుదరదని అధికారులు చెప్పారని, కానీ సీఎం కేసీఆర్ ఒప్పుకోలేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు బందుపెట్టయినా రైతుబంధు ఇవ్వాలని చెప్పారని తెలిపారు. మన ఇంటోడు సీఎం కేసీఆర్ కావాలా? మరకపడ్డ రేవంత్‌రెడ్డి కావాలా అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బీఆర్‌ఎస్ కావాలా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాలా అని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పంటలు పండుతున్నాయా?లేదా అని అడిగారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు వినియోగించాలని అంటున్నాడని, ఆయనకు దమాక్ ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రతి రైతుకు రూ.15 వేలు ఇస్తామని అంటున్నదని, దీనిలో తిరకాసు ఉందన్నారు. ఎన్నికల కమిషన్ రైతుబంధు నిధుల విడుదలకు అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే అకౌంట్లలో డబ్బులు వేస్తామన్నారు. రైతుబంధు ఇచ్చినట్లు రుణమాఫీకి కూడాఅనుమతి ఇస్తే పూర్తి చేస్తామన్నారు. రైతుబంధు కింద రూ.80 వేల కోట్లు ఇచ్చామని, రుణమాఫీ డబ్బులు రూ.4 వేల కోట్లు ఇవ్వడం కష్టం కాదన్నారు. ఇళ్ల జాగలు లేనివారికి జాగ ఇచ్చి ఇల్లు కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కరోనా వల్ల కొంత ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. బోరుబావుల కాడ మీటర్లు పెట్టని కారణంగా రూ.28 వేల కోట్లు ఆపినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టంగా చెప్పారని, సీఎం కేసీఆర్ రైతుల కోసం అంత డబ్బు వదులుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లు మార్పు కావాలని అంటున్నారని, రూ.2వేల పింఛన్‌ను రూ.200 చేస్తారా? 24 గంటల కరెంటును మూడు గంటలు చేస్తారా? ఈ మార్పు కావాలా? అని ప్రజలకు ప్రశ్నించారు. నాడు ముంబైకి వలస పోయేదని, ఇప్పుడు ఇతర రాష్ట్రాల ప్రజలే ఇక్కడికి వచ్చి నాట్లు వేస్తున్నారని, ఇది అసలు సిసలైన కేసీఆర్ తెచ్చిన మార్పు అని అన్నారు. గిరిజనులు అడిగినవన్నీ చేశామని, బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే గిరిజనబంధు ఇచ్చి కాపాడుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పేకాట క్లబ్‌ను బంద్ చేశామని, కాంగ్రెస్ మళ్లీ వస్తే గల్లీకో పేకాట క్లబ్ తెచ్చి మహిళల పుస్తెలతాడు తెంపుతుందని విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, నమ్మితే గోస పడుతామన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, నాయకులు మారం రాము, రాయిడి రవీందర్‌రెడ్డి, బుర్రి తిరుపతి, బాల్నె వెంకన్న, కేతిడి వీరారెడ్డి, కొమ్ము రమేశ్ యాదవ్, సంగని సూరయ్య, కంది కృష్ణారెడ్డి, పత్తి నాయక్, లావుడ్యా సరోజ, జాటోత్ రమేశ్, జక్క అశోక్, ముద్దసాని సత్యనారాయణరెడ్డి, తూటి శ్రీనివాస్, జున్నుతుల రాంరెడ్డి, బోడ బద్దునాయక్, పొన్నం మొగిలి, జీ సోమయ్య పాల్గొన్నారు.

### నెక్కొండను మున్సిపాలిటీ చేస్తాం..

నెక్కొండ : పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిపిస్తే నెక్కొండను నెల రోజుల్లో మున్సిపాలిటీగా చేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. అహర్నిషలు జనం కోసం పని చేసే పెద్దిని మరోసారి గెలిపించుకొని రెట్టింపు అభివృద్ధి చేసుకోవాలన్నారు. పెద్ది కోరిక మేరకే నర్సంపేటకు మెడికల్ కాలేజీ మంజూరు చేశామన్నారు. ఇప్పుడు నెక్కొండలో సివిల్ దవాఖాన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పట్టుబడుతున్నారని, అది కూడా చేద్దామన్నారు. రెండు నెలల్లో నర్సంపేటలో పనులు పూర్తవుతాయని ఆ తర్వాత నెక్కొండలో సివిల్ ఆస్పత్రి ఏర్పాటుపై దృష్టి సారిసామన్నారు. గిరిజనుల చిరకాల స్వప్నమైన తండాలను జీపీలుగా ఏర్పాటు చేసి అధికారంలో గిరిజనులకు వాటా కల్పించింది తామేనన్నారు.

## అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దా

- 1.35 లక్షల ఎకరాలకు సాగు నీరందించా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది. పక్కన మంత్రి హరీశ్‌రావు

నెక్కొండ : నర్సంపేటను అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దానని, మరోసారి తనను గెలిపించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. శనివారం నెక్కొండలో జరిగిన రోడ్‌షోలో పెద్ది మాట్లాడుతూ.. ఇప్పుడు ఒకప్పటిలా కమీషన్లు, కబ్జాలు, దందాలు, దౌర్జన్యాలు లేవని, ఉన్నదల్లా నిజాయితీతో కూడిన అభివృద్ధి మాత్రమేనన్నారు. నల్లబెల్లి, నెక్కొండ మండలాలు తనకు రెండు కళ్లలాంటివని, ఇక్కడి ప్రజల బాగోగులు కనిపెట్టుకుంటూ పని చేశానన్నారు. కరోనా సమయంలో నర్సంపేటలో సొంత ఖర్చులతో ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఇక్కడి బిడ్డలను కాపాడుకోగలిగామన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 1.35లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ప్రాజెక్టులు, కాల్వలు నిర్మించుకున్నామన్నారు. వట్టె వాగుపై రోడ్ కమ్ చెక్‌డ్యామ్‌లు, మండలంలో రోడ్ల నిర్మాణానికి రూ.130కోట్లు మంజూరు చేయించానన్నారు. నర్సంపేటకు గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వస్తుందని ఎవరూ ఊహించలేదని, కానీ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో మెడికల్ కాలేజీని తీసుకువచ్చానన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్‌నూ ఏర్పాటు చేసుకున్నామన్నారు.



నెక్కొండలో మంత్రి హరీశ్‌రావు ప్రసంగిస్తుండగా సంతోషం వ్యక్తం చేస్తున్న గీత కార్మికులు

# కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు

- మోసపూరిత వాగ్దానాల కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, నవంబర్ 25 : మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుంటూరుపల్లి, కాపులకనపర్తి, ఆశాలపల్లి, రాంచంద్రాపురం, కోటవెంకటాపురం, కాట్రపల్లి, గవిచర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్ షోలలో ఆయన మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలంటే అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదని, అలాంటిది వారు చెప్పే ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మరని చెప్పారు. మండలాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశానని, మూడోసారి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. 1,350 ఎకరాల్లో దేశంలోనే పెద్దదైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో 50వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. యువత, మహిళలకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. గృహలక్ష్మి ఇండ్లకు డబ్బులు ఇస్తామంటే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఇవ్వొద్దని లెటర్ ఇచ్చిందని, ఎన్నికలు అయిపోగానే ఇండ్లకు డబ్బులిప్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్ కుట్ర రాజకీయం పటాపంచలు అయిందని, రైతు బంధుకు ఎన్నికల సంఘం లైన్‌క్లియర్ చేసిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ కృషి వల్ల రైతుబంధు పైసలు రైతుల అకౌంట్లలో పడతాయని చెప్పారు.

### చల్లాకు వెలమ కులస్తుల మద్దతు..

మండలంలోని కాపులకనపర్తికి చెందిన వెలమ కులానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తమ మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు తీర్మానం చేసి ప్రతిని అధ్యక్షుడు దుగ్యాల గోపాల్‌రావు, కార్యదర్శి పొలాల గోపాల్‌రావు, సభ్యులు దుగ్యాల దేవేందర్‌రావు, తక్కళ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, లింగారావు, పోలం రాజేశ్వర్‌రావు, ప్రసాదరావు, కమలాకర్‌రావు, రవీందర్‌రావు, ప్రతాప్‌రావు, అజయ్, రాము అందజేశారు. కాగా, తనపై నమ్మకం, అభిమానంతో పూర్తి మద్దతు తెలిపిన వెలమ కులస్తులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు మోతె రాజేశ్వరి, ఎర్రబెల్లి గోపాల్‌రావు, కిశోర్‌యాదవ్, బోంపెల్లి జయశ్రీ, పూజారి ఉమాదేవి, పులుగు సాగర్‌రెడ్డి, దొనికెల రమ, ఎంపీటీసీలు సుతారి బాలకృష్ణ, గాయపు ప్రచూర్ణ, నాయకులు రవికుమార్, కాలె కిషన్‌రావు, దోపతి సమ్మయ్య, జక్క మల్లయ్య, బర్ల యువరాజ్, కత్తి రమేశ్, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్, కరుణాకర్, దయాకర్, సొసైటీ చైర్మన్లు దొమ్మాటి సంపత్, కుమారస్వామి యాదవ్ పాల్గొన్నారు.

కాపులకనపర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



# అభివృద్ధి చేస్తున్న.. అండగా నిలువండి

- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం
- చీఫ్ విప్, బీఆర్‌ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్
- నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం

న్యూ శాయంపేట, నవంబర్ 25 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌కు అండగా నిలువాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. నగరంలోని న్యూ శాయంపేటలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను జన్మించింది వడ్డేపల్లి ప్రాంతంలో అని, రాజకీయ పునర్జన్మ శాయంపేట ఇచ్చిందన్నారు. నాడు తన అన్న ప్రణయ్‌భాస్కర్‌ను, నేడు తనను తమ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తున్నారన్నారు. శాయంపేట ప్రజలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. శాయంపేట తెలంగాణ రాష్ట్రం రాకముందు ఏట్లుండే.. ఇప్పుడు రూ.వంద కోట్లతో అభివృద్ధి చేస్తే ఎట్లా మారిందో ప్రజలే గమనించాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, కరోనా, వరదల సమయంలో కనిపించని రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాళ్లను వాడల్లో తిరుగనియ్యకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలేదని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి అరుణ-శివశంకర్, వేల్పుల మోహన్‌రావు, డివిజన్ బాధ్యుడు జానకి రాములు, అధ్యక్షుడు ఆలకుంట వెంకన్న, వెల్పుల వేణు, రాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షుడు సాంబమూర్తి పాల్గొన్నారు.

హనుమకొండ సిటీ/హనుమకొండ : ఎవరికి ఆపద వచ్చినా కుటుంబ సభ్యుడిలా అండగా ఉండేటోన్ని కాపాడుకోవాలని దాస్యం అన్నారు. శనివారం రాత్రి 4 డివిజన్‌తో పాటు 30 డివిజన్ బాలసముద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దమ్మగడ్డ చర్చిలో ప్రార్థనలు చేశారు. డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్, కార్పొరేటర్ బొంగు అశోక్, నాయకులు నిరంజన్, రఘు, శ్యాంసుందర్, వీర రఘువీర్, మనోహర్, వేణు, పార్వతి, సునీత, జ్యోతి పాల్గొన్నారు.



న్యూశాయంపేట : ప్రచారంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్